భక్తిశ్రద్ధలతో లక్ష్మీగణపతి హోమం

వడ్డేపల్లి, సెప్టెంబర్ 13: మండల కేంద్రంలోని శాంతినగర్‌లో వినాయక మండపం వద్ద శుక్రవారం లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశాంతంగా నిమజ్జనాలు జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీను, మహిపాల్‌రెడ్డి, భార్గవ్‌యాదవ్, సాయి చరణ్‌రెడ్డి, బాబి, భాస్కర్‌రెడ్డి, భార్గవ్, కల్యాణ్, రజని, లక్ష్మీకాంతరెడ్డి, మాధవరావు, నరేశ్, పరశురాముడు, వినోద పాల్గొన్నారు.

హోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

‘ప్రజాపాలన’ ఘనంగా నిర్వహించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 13: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి అన్ని శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17 వ తేదీ నుంచి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించేందుకు అనుగుణంగా వేదిక, అత్యవసర పరిస్థితుల్లో చికిత్స అందించడానికి వైద్య బృందాలు, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావం పెంపొందించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రావు, ఆర్డీవో రాంచందర్, అధికారులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’కి దరఖాస్తు చేసుకోవాలి

- విద్యుత్ శాఖ ఎస్ఈ రాజశేఖరం

వనపర్తి, సెప్టెంబర్13, (నమస్తే తెలంగాణ): జిల్లాలో మిగిలిన వినియోగదారులు గృహలక్ష్మి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని విద్యుత్ ఎస్ఈ రాజశేఖరం తెలిపారు. శుక్రవారం ఎస్ఈ కార్యాలయం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో మొత్తం 1,26, 663 గృహ కనెక్షన్లు ఉన్నాయని, వీటిలో ఆగస్టు నెలకు సంబంధించి 74,257కు మాత్రమే గృహలక్ష్మి పథకం వర్తించిందని పేర్కొన్నారు. వీరి కోసం రూ.కోటీ 9లక్షల సబ్సీడిని ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. అయితే, ఇంకా జిల్లాలో 20 వేలకుపైగా అర్హులు ఉన్నారన్న అంచనా ఉన్నదని, ఇప్పటికే చేసుకున్న దరఖాస్తుల్లో పొరపాట్లు ఉండడంతో పెండింగ్‌లోనే నిలిచిపోయాయన్నారు. వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయాల్లో ఆన్‌లైన్‌లో ఆప్‌డేట్ చేయించుకోవాలన్నారు.

పదోన్నతుల్లో సీనియారిటీని కొనసాగించాలి

- ఎస్ఈ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ధర్నా

విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు

వనపర్తి, సెప్టెంబర్13 (నమస్తే తెలంగాణ): పదోన్నతుల్లో సీనియారిటీని కొనసాగించాలని తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఈ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ఆందోళన చేశారు. ఇటీవల ప్రమోషన్లను ఇచ్చిన ప్రక్రియ సక్రమంగా లేదని, కొత్తగా తెచ్చిన జీవోల ప్రకారం పదోన్నతుల ప్రక్రియను కొనసాగించవద్దని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రోస్టర్, సీనియారిటీ కాకుండా ఇచ్చే పదోన్నతులతో తమకు అన్యాయం జరుగుతుందని, వివాదాస్పదమైన టీవోవో 954, ఎన్‌వోవో 37ను రద్దు చేయాలని సంఘం నాయకులు పూల్యా నాయక్, దయానందం, శ్రీనివాసులు, వెంకటస్వామి, ఏఈలు నాగశేషయ్య, నర్సింహులు డిమాండ్ చేశారు.

పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలి

ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా సంక్షేమాధికారిణి సుధారాణి, ఇతర అధికారులు

గట్టు, సెప్టెంబర్ 13: గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారిణి సుధారాణి పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మంచి ఆరోగ్యాన్ని నిర్మించడంతోపాటు మంచి అలవాట్లు, పరిశుభ్రతను పాటించాలని కోరారు. రక్తహీనత రాకుండా పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎస్ఎస్ఎఫ్‌పీపై యాక్షన్ ప్లాన్ తయారు చేయడంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రియాంక, ఎంపీడీవో చెన్నయ్య, సీడీపీవో నాగరాణి, మండల వైద్యాధికారి రమేశ్, సూపర్‌వైజర్ వాసంతి, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో
పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్:
9866007924, 9550336677, 040-27000580
NT- 332617

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
- గులాబీ శ్రేణుల అక్రమ అరెస్టులపై మండిపాటు

వనపర్తి ఠాణాలో బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 13: చిల్లర రాజకీయాలు మానుసుపరిపాలన అందించాలని, ముందస్తు అరెస్టులు బీఆర్ఎస్‌కు కొత్తేమికాదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పట్టణ, రూరల్ ఠాణాలకు తరలించారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులు చేయడం సరికాదని ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ అంటే లాగులు తడుస్తున్నాయని, ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎమ్మెల్యే ఇంటిపై రౌడీలతో దాడి చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అర్ధరాత్రి అరెస్టులతో బీఆర్ఎస్‌ను అణచాలని చూస్తే మరింత రెట్టింపు ఉత్సాహంతో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. అరెస్టు అయిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు నాగన్నయాదవ్, కంచెరవి, రహీం, మండల నాయకులు మాధవరెడ్డి, శంకర్‌నాయక్, నర్సింహా, రాములు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

అయిజ, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపు మేరకు హైదరాబాద్‌కు తరలివెళ్తారనే సమాచారంతో గురువారం అర్ధరాత్రి అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ రాష్ట్రనేత నాగర్‌దొడ్డి వెంకట్రాములు, రంగు మద్దిలేటి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు మత్తాలి, మల్లికార్జున్, హన్మంతును అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై దాడి చేసేలా ఉసిగొల్పిందని ఆరోపించారు. దాడులతో బీఆర్ఎస్‌ను అణచలేరని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత బీఆర్ఎస్‌కే ఉందని, ఎంతమంది ఏకమైనా బీఆర్ఎస్ ఉవ్వెత్తున ఎగిసిపడుతుందన్నారు. అరెస్టులు, కేసులకు భయపడేదిలేదన్నారు. అనంతరం సొంతపూచికత్తుపై విడుదల చేశారు.

ఖిల్లా ఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 13: బీఆర్ఎస్ మండల నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవీ ఇవ్వడంపై ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం సరికాదని మండిపడ్డారు. దాడిపై పరోక్ష పాత్ర పోషిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఇది తగునా అని ప్రశ్నించారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

కొత్తకోట, సెప్టెంబర్ 13: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటపై జరిగిన దాడిని నిరసిస్తూ మంత్రి హరీశ్‌రావు పిలుపు మేరకు హైదరాబాద్‌కు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసి తెల్లవారు జాము నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా జనుంపల్లి కిరణ్ మాట్లాడుతూ.. అరెస్టులకు తాము భయపడమని, ఉద్యమంలో పోరాటాలు చేసి తెలంగాణను సాధించుకున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో భాస్కర్, తిరుపతయ్య, వికాస్, మహేశ్, శ్రీనుజీ, అమర్ తదితరులు ఉన్నారు.

నిలదీస్తే...అరెస్ట్‌లా..

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 13: ప్రభుత్వం చేస్తున్న తప్పులను, హామీల అమల విషయంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదిస్తే.. అక్రమంగా అరెస్ట్ చేయడం ఏంటని బీఆర్ఎస్ నాయకులు కుర్వ పల్లయ్య, మోనేశ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలో కుర్వ పల్లయ్య, మోనేశ్‌ను టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో స్పష్టత లేకపోవడం, సరైన పాలనావిధానంలో లోపాలు ఉండడం, బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు బనాయించడం ఏంటని ప్రశ్నించారు.

అర్ధరాత్రి అక్రమ అరెస్టు

పెబ్బేరు, సెప్టెంబర్ 13: మండలంలో గురువారం అర్ధరాత్రి పోలీసులు బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి, నాయకులు పెద్దింటి వెంకటేశ్, సాయినాథ్, మధు, శేషిరెడ్డి తదితరులను ఉదయం వదిలిపెట్టారు.

గట్టు ఠాణాలో బీఆర్ఎస్ నాయకుడు బాసు హనుమంతు

మా పార్టీ ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసి.. మమ్మల్నే హౌస్ అరెస్ట్ చేస్తారా?

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు

గద్వాల/గట్టు, సెప్టెంబర్ 13: మాపార్టీ ఎమ్మెల్యే ఇంటిపై దాడిచేసి మమ్మల్నే హౌస్ అరెస్ట్ చేయడం ఎంతవరకు న్యాయమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతు అధికార పార్టీ నాయకులు, పోలీసులను ప్రశ్నించారు. శుక్రవారం ఉదయం గట్టు మండలంలోని బల్గెరలో హన్మంతును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనంతరం జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడి, మాజీమంత్రి హరీశ్‌రావు అరెస్టిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన అరెక పూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడంపై ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై స్వయంగా వారే దాడిచేయడం సరికాదన్నారు. దాడిచేసిన వారిని వదిలిపెట్టి ప్రశ్నించిన వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసులు కేసులు పెట్టడం ఏమిటన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని.. ఇలాంటి రౌడీయిజం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. దాడికి సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. సమావేశంలో మాజీ సింగిల్‌విండో చైర్మన్ బస్వరాజ్, నాయకులు రాజునాయుడు, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ ఠాణాలో బీఆర్ఎస్ నేతలు

పెబ్బేరు ఠాణాలో బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట ఠాణాలో బీఆర్ఎస్ నేతలు

హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 13: జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కేజీబీవీల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంక్షేమ వసతి గృహాల అధికారులు, ఆర్‌సీవోలు, డీసీవోలు, వైద్యశాఖ అధికారులు, ఆర్‌బీఎస్‌కే, ప్రిన్సిపాళ్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాలు తగ్గాయని, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున రెండు నెలల వరకు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వలేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పనిచేసే వంట మనిషి, సిబ్బందికి కచ్చితంగా వైరల్ పరీక్షలు నిర్వహించాలి, వారినుంచి పిల్లలకు డెంగ్యూ, మలేరియా సోకే ప్రమాదం ఉంటుందన్నారు. ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీ విద్యార్థులకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేస్తుండాలని, రక్తహీనతతో బాధపడే విద్యార్థినులను గుర్తించి మందులు ఇవ్వాలన్నారు. పిల్లలకు మందులు తినిపించే బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించాలన్నారు. వసతి గృహాలకు వచ్చే ఆహార సరుకులను విద్యార్థులు స్టాక్ రిజిస్టర్‌లో సంతకాలు చేసి తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఈవో గోవిందరాజులు, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, ఆర్డీవో పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజాపాలన’కు సన్నాహాలు చేయాలి

ఈనెల 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 17న ఉదయం 10గంటలకు షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ ప్రీతమ్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిస్తారన్నారు. ఆర్డీవో పద్మావతినీ వేడుకలకు నోడల్ అధికారిగా నియమించారు. వీసీలో అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, ఆర్డీవో పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

ఉమ్మడి పెబ్బేరు మండలంలో విస్తృత పర్యటన

పెబ్బేరు, సెప్టెంబర్ 13: విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఆయన ఉమ్మడి పెబ్బేరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరంగాపురంలోని ఎస్సీ, పెబ్బేరులోని బీసీ బాలికల వసతి గృహాలు, రైతుల ఫిర్యాదు మేరకు శేరుపల్లి వద్ద రంగసముద్రం నీటి ద్వారా ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. రంగాపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది పుష్కరఘాట్ వద్ద వినాయక నిమజ్జనానికి పోలీసు బందోబస్తు పెట్టాలని ఆదేశించారు. పెబ్బేరులోని వనపర్తి రోడ్డును పరిశీలించి వెంటనే ప్రారంభించాలన్నారు. విద్యుత్ స్తంభాలను మార్పునకు సగం నిధులు మున్సిపాలిటీ భరిస్తే, మిగతావి కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన సందర్భంగా ఏఎన్‌ఎం, ఈడీడీ రిజిస్టర్లను పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు ప్రకారం శుక్రవారం అన్ని జీపీల్లో ఓటరు జాబితా ప్రకటించాలన్నారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఆదర్శ్ సురభి అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు, ఎంపీడీవో రవీంద్ర పాల్గొన్నారు.

పెబ్బేరు బీసీ వసతి గృహాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

రైతు అనుమానాస్పద మృతి

మల్దకల్, సెప్టెంబర్ 13: పొలానికి నీళ్లు పెట్టడానికని వెళ్లి అనుమానాస్పద స్థితిలో రైతుమృతి చెందిన ఘటన మండలంలోని మద్దెలబండలో చోటు చేసుకున్నది. గద్వాల సీఐ నాగేశ్వర్‌రెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోయ పెద్ద నర్సింహులు (40) గురువారం రాత్రి భోజనం తర్వాత పొలంలోని పంటకు నీళ్ల పెట్టడానికి వెళ్లాడు. శుక్రవారం ఉదయం వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెళ్లి చూడగా.. అక్కడ విగత జీవుడిగా పడిఉన్నాడు. ఈ విషయమై మల్దకల్ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలంలో జాగీలాలతో గాలింపు చర్యలు చేపట్టారు. జాగిలాలు కొంతదూరం తిరిగి మళ్లి వెనక్కి వచ్చాయి. దీంతో సీఐ ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మృతదేహాన్ని ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతర్లు, కుమారుడు ఉన్నారు.

దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 13: దాడి చేసిన కేసుల్లో ఏ1 నిందితుడికి 3ఏండ్లు, ఏ2 నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ జడ్జి ఉదయ్ నాయక్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. 2021లో గద్వాల మండలంలోని మర్లపల్లికి చెందిన నాగరాజుపై దాయాదులైన గోపాల్, వెంకట్రాములు దాడి చేసిన విషయమై శుక్రవారం కోర్టులో జడ్జి ఇరువర్గాల వాదనలు విన్నారు. నేరం రుజువు కావడంతో గోపాల్‌కు 3ఏండ్లు, వెంకట్రాములు ఏడాది శిక్ష విధించారు. నేరస్తులకు శిక్ష పడేందుకు కృషి చేసిన ఏఎస్సీ గుణశేఖర్, డీఎస్పీ సత్యనారాయణ, ఇన్‌చార్జి సీఐ నాగేశ్వర్‌రెడ్డి, అప్పటి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, పీపీ రెచల్ సంజనా జాషువా, కోర్టు సిబ్బందిని ఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 13: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 33 వార్డు ల్లో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. 9వ వార్డులో నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో పాల్గొని నీటికుంటల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. కాలనీవాసులు తమ ఇండ్లల్లో నిల్వనీటిని పారబోయాలని అవగాహన కల్పిస్తూ నీటితొట్లు, డ్రమ్ము ల్లో నిల్వ నీటిని పారబోశారు. కార్యక్రమంలో ఏఎంవో కుమారస్వామి, వైద్యసిబ్బంది శ్రీనివాసులు, కాలనీవాసులు మోహన్, సాయి ప్రసాద్, సురేశ్, మున్సిపల్ సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు ఉన్నారు.

రైస్‌మిల్ వేస్టేజీతో దుర్వాసన

వీపనగండ్ల, సెప్టెంబర్ 13: మండలంలోని పుల్గర్‌చర్ల శివారులోని ఆల్ ఆజీజ్ ఆగ్రో ఇండస్ట్రీస్(బాయిలర్ రైస్‌మిల్)నుంచి వెలువడే వేస్టేజీ నీటితో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కలుషిత నీరు కాల్వల ద్వారా కొత్త చెరువులోకి చేరుకోవడంతో నీరు పచ్చగా మారి దుర్వాసన రావడంతోపాటు పంటపొలాలకు నష్టం, మూగ జీవాలు, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పర్యవేక్షణ చేపట్టి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బాయిలర్ రైస్‌మిల్ యజమాని మాట్లాడుతూ.. వ్యర్థమైన నీటిని నిల్వ చేయటకు స్టోరేజీ కెపాసిటీ పెంచుటకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైస్‌మిల్ వేస్టేజీ వాటర్ కోసం తీసిన బావి గుంతను పీఆర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న రాణి పరిశీలించారు. గుంత పరిమాణం తక్కువగా ఉండడంతో వర్షం నీరు చేరుకొని నిండిందని, నీరు కలుషితమై దుర్వాసన వస్తుందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు పేర్కొన్నారు.

చెరువులో కలుషితమైన నీటిని చూపిస్తున్న స్థానికులు

ఉద్యాన పంటలతో అధిక లాభాలు

కొత్తకోట, సెప్టెంబర్ 13: ఉద్యాన పంటల సాగులో అధిక లాభాలు ఉంటాయని ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ సైదయ్య తెలిపారు. మండలంలోని కనిమెట్టలో మోజర్ల ఉద్యానవన కళాశాల ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక కింద 75 మంది రైతులకు కూరగాయల విత్తనాలు, సేంద్రియ ఎరువులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీన్ మాట్లాడుతూ తక్కువ భూమి విస్తీర్ణం ఉన్న రైతులు ఉద్యాన పంటలు సాగు చేస్తే ఏడాదంతా ఉపాధితోపాటు రాబడి వస్తుందన్నారు. రోజురోజుకు కూరగాయలకు డిమాండ్ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్, శ్రీనివాసులు, కనిమెట్ట, చిన్నమందడి, మోజర్ల, మద్దిగట్ల, జమ్మన్న తిరుమలాపురం రైతులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న డీన్ సైదయ్య

జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 13: జిల్లాలో పోలీస్ యాక్ట్–30 అమలులో ఉంటుందని ఎస్పీ రావుల గిరిధర్ చెప్పారు. శుక్రవారం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లతోపాటు ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఎవరూ ప్రయత్నించినా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చట్టాన్ని ఎవరు తమ చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. జిల్లాలో ఈనెల 3నుంచి 30వ తేదీ వరకు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ముందస్తుగా పోలీస్ శాఖ అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలన్నారు. జిల్లాలో డీజే సౌండ్‌పై నిషేధాజ్ఞ ఉన్నాయన్నారు. మైక్‌సెట్ వినియోగం తప్పనిసరిగా అయితే డీఎస్పీ అనుమతి పొందాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై యాక్ట్ 30 ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెప్పారు.

తప్పులుంటే సవరించుకోవాలి

- డీపీవో సురేశ్‌కుమార్

అమరచింత, సెప్టెంబర్ 13: ప్రజలు ఓటరు జాబితాలో తప్పొప్పులుంటే ఈనెల 19 తేదీ వరకు మండలంలోని ఎంపీడీవో కార్యాయలంలో సవరింపునకు దరఖాస్తులను అందజేయాలని వనపర్తి డీపీవో సురేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన ఎంపీవో నర్సింహయతో కలిసి మండలంలోని వివిధ గ్రామాల ఓటరు జాబితాను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు ఓటరు జాబితాను జీపీ వద్ద నోటీసు బోర్డులో పెడుతారని, ఒక వీధిలోని ఓటు మరో వీధిలో వచ్చిన, అడ్రస్ తప్పుగా ఉన్న, పేరులో తప్పులు ఇలా ఏవైనా అభ్యంతరాలుంటే దరఖాస్తులను అందజేస్తే సవరింపు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు వెంకటపతి రాజు, రవికుమార్, రామాంజనేయులు ఉన్నారు.

ముమ